Dr.Pamulapati Ashok Reddy, NSS Programme Officer Conferred with National Service Scheme Award in the Catagory of Programme Officer from Ministry of Youth Affairs and Sports, Govt.of India for the A.Y 2019-20. Hona'ble President of India, Sri Ram Nath Kovind distributed the Award on 24-09-2021 at New Delhi.










सत्यमेव जयते

भारत सरकार
Government of India
युवा कार्यक्रम और खेल मंत्रालय
**Ministry of Youth Affairs & Sports**
युवा कार्यक्रम विभाग
**Department of Youth Affairs**

# राष्ट्रीय सेवा योजना पुरस्कार 2019-20
## NATIONAL SERVICE SCHEME AWARD 2019-20

प्रमाणित किया जाता है कि डॉ. पामुलापति अशोक रेड्डी, राष्ट्रीय सेवा योजना (रासेयो), कार्यक्रम अधिकारी, लकीरेड्डी बाली रेड्डी कॉलेज ऑफ इंजीनियरिंग, मायलावरम, आंध्र प्रदेश को वर्ष 2019–20 के लिए कार्यक्रम अधिकारी श्रेणी में राष्ट्रीय सेवा योजना पुरस्कार प्रदान किया जाता है।

Certified that Dr. Pamulapati Ashok Reddy, Programme Officer, National Service Scheme (NSS), Lakireddy Bali Reddy College of Engineering, Mylavaram, Andhra Pradesh is awarded the NSS Award for the year 2019-20 in the category of Programme Officer.



नई दिल्ली / New Delhi
दिनांक / Dated : 24th September, 2021

उषा शर्मा / Usha Sharma
सचिव / Secretary

2021

com

# కృష్ణా

# సామాజిక సేవకు దక్కిన అరుదైన గౌరవం



అభినందనలు తెలుపుతున్న రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్


విలేకరుల సమావేశంలో అవార్డును చూపుతున్న యాజమాన్యం

- లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ సేవా పతకం అవార్డు
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖ మంత్రి ప్రశంసలు

**మైలవరం,సెప్టెంబర్ 25(ప్రభన్యూస్):** సాంకేతిక విద్యలో ఉత్తమ బోధనలు అందిస్తూ విద్యార్థుల జీవితాలకు బంగారు బాట వేస్తూనే,కళాశాల తరపున సామాజిక సేవలు చేస్తున్నందుకు గాను లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు అరుదైన జాతీయ సేవా పధకం అవార్డు లభించింది. ఈ నెల 24 ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్'లో రాష్ట్రపతికి రామ్ నాధ్ కొవింద్,కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్'చే ప్రశంసలు,అవార్డులను కళాశాల ఎన్ ఎస్ ఎస్ టీమ్ తరపున ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు,ప్రోగ్రాం అధికారిగా డా.పి.అశోక్ రెడ్డిలు అందుకున్నారు. అవార్డుతో పాటు ఎన్ ఎస్ ఎస్ టీం'కు రూ.రెండు లక్షలు,ప్రోగ్రాం అధికారి అశోక్ రెడ్డి రూ.లక్షన్నర అందుకున్నారు. శనివారం కళాశాలలో మీడియా ప్రతినిధులతో ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం సహకారంతో కళాశాల తరపున కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి,సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామనిఅన్నారు. చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తింపే అవార్డులకు నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో అవార్డు రావడం,దేశ రాజధానిలో కాలేజి ప్రతిష్ట ప్రతిబింబించడం కళాశాలకే గర్వ కారణం అన్నారు. ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు మాట్లాడుతూ అవార్డు వెనుక 12 ఏళ్ల క్రింది ఉందన్నారు. 2009 నుండి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిగా డా.పి.అశోక్ రెడ్డి ఇతర అధ్యాపకుల శ్రమ,విద్యార్థుల నిస్వార్ధ సేవ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తమ కళాశాలను మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. జాతీయ సేవాపధకం,ప్రోగ్రాం అధికారి డా. అశోక్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఎన్ ఎస్ ఎస్ తరపున 2009 నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. దత్తత గ్రామాల అభివృద్ధి, రక్తదాన శిబిరాల ద్వారా విద్యార్థుల నుండి రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సంస్థ'కు అందజేయడం,అవసరమైన వారికి రోగులు ఉన్న ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం,పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం,స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం, ఆరోగ్యం పట్ల ప్రజలకు చైతన్యం,మహిళల,బాలికల హక్కుల పట్ల అవగాహన కల్పించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు వర్సిటీ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు వరించాయన్నారు. దేశ వ్యాప్తంగా 41422 కళాశాలలో సేవా కార్యక్రమాలు చేస్తుండగా, తమ కళాశాల 4వ స్థానంలో ఉండటం గర్వ కారణమన్నారు. అవార్డులతో తమ బాధ్యత మరింత పెరిగింది, మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదం చేస్తాయన్నారు. అవార్డుకు కారకులైన సహచర అధ్యాపకులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె.హరనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రభ Sun, 26 September 2021
https://epaper.prabhanews.com/c/63353996


# అశోక్‌రెడ్డి, సాయిలకు ఎన్‌ఎస్‌ఎస్ అవార్డులు

- అందజేసిన రాష్ట్రపతి కోవింద్
- దేశవ్యాప్తంగా 42 మందికి అవార్డులు

**సాక్షి, న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లోని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పాములపర్తి అశోక్‌రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ దనియాల సాయి జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) అవార్డులు అందుకున్నారు. శుక్రవారం వర్చువల్ మోడ్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వీరికి అవార్డులను ప్రదానం చేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్, సహాయ మంత్రి నిశిత్ ప్రామాణిక్‌లు ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్ నుంచి ఈ వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2019–20 సంవత్సరానికి దేశ వ్యాప్తంగా మొత్తం 42 మందికి ఎన్ఎస్ఎస్ అవార్డులను రాష్ట్రపతి అందజేశారు. ఏపీ నుంచి పాములపర్తి అశోక్‌రెడ్డి, సాయిలు ఎంపికయ్యారు. స్వచ్ఛభారత్ అభియాన్, రక్తదానాలు, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసినందుకుగాను అశోక్‌రెడ్డికి ఈ అవార్డు లభించింది. జల సంరక్షణ, పర్యావరణ సంరక్షణ, సాక్షరతా కార్యక్రమాలు, హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన, పల్స్ పోలియో టీకా శిబిరాల ఏర్పాటు చేసినందుకు సాయి ఈ అవార్డు అందుకున్నారు.


సాక్షి SAKSHI TELUGU DAILY Sat, 25 September 2021
https://epaper.sakshi.com/c/63331458